విలేకరులు కావలెను
సూర్య దినపత్రికలో పనిచేయుటకు
చంద్రుగొండ, కరకగూడెం, పాల్వంచ రూరల్, ఇల్లందు రూరల్, దుమ్ముగూడెం
వివరాలకు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో : మహమ్మద్ షఫీ
సెల్: 97047 43255

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
బుధవారం 04, మార్చి 2026

## ఆరోగ్యకరమైన సమాజం కోసం
# ఫిట్నెస్ నెస్సెసరి...




- ఫిట్ ఇండియా అంబాసిడర్‌గా డాక్టర్ మహమ్మద్ ఫర్హా
- ఫిట్ ఇండియా అంబాసిడర్ గా మాజీ మిసెస్ ఇండియా రన్నరప్ నియామకం పట్ల ఖమ్మానికే గర్వకారణం...

ఖమ్మం సూర్య బ్యూరో ఆరోగ్యమైన పౌరులే మన భారత దేశానికి బలమైన పునాది అని, "ప్రతి పౌరుడు ఫిట్‌గా ఉంటేనే భారత్ అభివృద్ధి చెందుతుందని,, ఫిట్ ఇండియా, రైజ్ ఇండియా, వికసిత భారత్" అనే సందేశంతో ప్రజలు ప్రతిరోజూ ఫిట్‌నెస్‌ను జీవితంలో భాగం చేసుకోవాలని ఫిట్ ఇండియా మూవ్మెంట్ అంబాసిడర్ డాక్టర్ మహమ్మద్ ఫర్హా పిలుపునిచ్చారు.




2 లో..

## గోదావరి నదిలో ఇద్దరు గల్లంతు

-హోలీ పండుగ రోజే విషాదం
-గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు


2 లో..


మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- హోలీ పండుగ సందర్భంగా అప్పటి వరకు తోటి మిత్రులతో హోలీని ఆనందంగా గడిపారు.కానీ మరి కొద్దిసేపట్లో ఇంటికి వచ్చే ముందే రెండు కుటుంబాల్లో విషాదం చోటుచేసుకుంది.

## అన్నదాతలకు ఆసరా ఏదీ?



2 లో..

తిరుమలాయపాలెం,సూర్య మేజర్ న్యూస్:- రైతే రాజు జై జవాన్.. జై కిసాన్ అని ఇచ్చిన నినాదాలకు అర్థం లేకుండా ఎందుకు పోతోంది? దేశంలో మరే ఇతర వర్గానికీ లేని సమస్య రైతుల విషయంలోనే ఎందుకు వస్తోంది? ఈ విషయంలో పాలకులు ఎందు కంత దారుణంగా ద విఫలం అవుతున్నారు?

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు



లోపల పేజీల్లో

## అడుగుకు గంగమ్మ



7 లో..



# ఆరోగ్యకరమైన సమాజం కోసం ఫిట్నెస్ నెస్ససరి



మాజీ మిసెస్ ఇండియా రన్నర్-అప్ గా భారతదేశ వ్యాప్తంగా తన సామాజికసేవలను విస్తరింపజేస్తూ.. అదేవిధంగా మహిళా సాధికారత విభాగాలలో ప్రథమస్తానంలో నిలిచిన డాక్టర్ మహమ్మద్ ఫర్హాకు మరో అరుదైన గౌరవం దక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైజాగ్ లో
భారత ప్రభుత్వానికి చెందిన మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫ్ఫైర్స్ అండ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ముఖ్యులు, ఫిట్ ఇండియా అంబాసిడర్ నియామక పత్రాన్ని డాక్టర్ మహమ్మద్ ఫర్హా కు అందజేశారు . ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత లో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచడం, ప్రజలను ఆరోగ్యకరమైన, చురుకైన జీవనశైలిని పెంపొందించే విధంగా యువత లక్ష్యంగా కృషి చేయాలని ఆమె అన్నారు. ఫిట్ ఇండియా అంబాసిడర్ గా ఈ గుర్తింపు తన జీవితంలో మరింత బాధ్యతను




పెంచిందన్నారు. దేశవ్యాప్తంగా ఫిట్‌నెస్ సందేశాన్ని తీసుకెళ్లే అవకాశం తనకు లభించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ గౌరవం తనకే కాకుండా తన స్వస్థలం అయిన ఖమ్మం నగరానికి కూడా గర్వకారణమని ఆమె తెలిపారు. ప్రస్తుత ఈ యాంత్రిక యుగంలో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి ఆమె అన్నారు. వ్యాయామం ద్వారా శారీరక శ్రమ, .బరువు తగ్గడం, బరువు పెరుగుదల నివారణకు వ్యాయామం దోహదపడుతుందని ఆమె అన్నారు.. ఫిట్నెస్ ద్వారా బలాన్ని మెరుగు పరచడం, కండరాలు, హృదయనాళ వ్యవస్థను అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అథ్లెటిక్ నైపుణ్యాలు, మానసిక ఆరోగ్యాన్ని, శ్రేయస్సును మెరుగు పరచడానికి ఎక్సర్సైజ్ తప్పనిసరి అని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన ఫిట్ ఇండియా టీమ్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైజాగ్ (వెస్ట్) ఎమ్మెల్యే పి విష్ణు సుధాకరణ్ , కార్యక్రమ నిర్వాహకులు రవినాయుడు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మెన్ పి జీ వి ఆర్ నాయుడు, ఒలంపిక్ అండ్ ఏషియన్ గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్ జిన్ సన్ జాన్ సన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా హోలీ పండుగ.



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండలం లోని గ్రామ పంచాయతీలలోని ప్రజలు కులాలకు, అతీతంగా హోలీ పండగ మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రావిటి ప్రీమియర్ స్కూల్ లో హోలీ సంబరాలు పిల్లలు, అధ్యాపకులు కలిసి ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుంటూ, చిన్నా పెద్ద అనే భేదాభిప్రాయం లేకుండా, కులమతాలకతీతంగా ఉత్సాహంగా , ఉల్లాసంగా సంబరాలు చేసుకున్నారు. ఈ పండుగ చెడుమీద మంచి సాధించిన విజయంగా, అందరి జీవితాలు రంగుల మలే కలర్ఫూల్ గా ఆనందమయం అవ్వాలని, రంగుల హోలీ పండుగ మనజీవితాల్లో ఆనందం, ఐక్యత, సౌభ్రాతృత్వం, నింపే పవిత్ర పండుగ. మన సంస్కృతి సంప్రదాయాల ప్రతీకగా నిలిచిన ఈ హోలీ పండుగ ప్రతి ఇంటా సుఖశాంతులు , ఆరోగ్యం, ఐశ్వర్యం తీసుకురావాలని మనసారా కోరుకుంటున్నాము. రంగులు ఎలా కలిసిపోతాయో అలాగే మన సమాజంలోని ప్రతి వర్గం, ప్రతి మతం, ప్రతికుటుంబం పరస్పర ప్రేమాభిమానాలతో కలిసిమెలిసి జీవించాలన్నారు.



# అన్నదాతలకు ఆసరా ఏదీ?

రైతే దేశానికి వెన్నెముక అని అంటారు. కానీ ఇప్పుడా వెన్నెముకే విరిగిపోతోంది. రైతుకు కనీస ఆదాయం కూడా ఉండటం లేదు. పదిమందికీ అన్నం పెట్టే రైతన్న తాను రోజుకు మూడు పూట్లా నాలుగు వేళ్లు నోట్లో పెట్టుకోలేకపోతున్నాడు. పిల్లలకు సరైన చదువులు చెప్పించే పరిస్థితి కూడా ఉండట్లేదు. ఆరుగాలం కష్టపడి పొలంలో ఎండనక, వాననక, పగలనక, రేయనక నిరంతరాయంగా కష్టపడినా దానికి తగిన ఫలితం రావడం లేదు. గిట్టుబాటు ధర కాదు కదా.. కనీసం మద్దతు ధర కూడా లభించడం లేదు. ప్రపంచంలో ఏ వస్తువు తయారు చేసేవాళ్లయినా దాని ఉత్పత్తి కోసం అయిన ఖర్చు, పన్నులు, రవాణా, నిల్వ, మార్కెటింగ్.. వీటన్నింటితో పాటు తమ లాభాలు కూడా వేసుకుని ఆ ధరకు అమ్ముతారు. అంటే ఆ వస్తువు ధరను వాళ్లే నిర్ణయిస్తారు. అందుకే పావలా, అర్ధ రూపాయి తయారీ ఖర్చు ఉండే వస్తు వులు వినియోగదారుల వరకు వచ్చేసరికి రూపాయి, రూపాయన్నరకు కూడా అమ్ముతుంటారు. గుండు సూది నుంచి మోటారు కారు వరకు ఇదే సిద్ధాంతం అమలవుతుంది. కానీ ఒక్క వ్యవసాయో త్పత్తుల విషయంలో మాత్రం ఇది అమలు కావడం లేదు.

తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. రైతులు తమ కన్న బిడ్డల కంటే ఎక్కువగా చూసుకునే పొలాల్లో ఎంత కష్టపడి పెంచినా వాటికి తగిన ధర మాత్రం రావడం లేదు. కుటుంబం మొత్తం కష్టపడి పొలాల్లో పనిచేసి దుక్కి దున్నడం నుంచి మొదలుపెట్టి, చివరకు దిగుబడి వచ్చిన పంటను మార్కెట్ వరకు తరలించి అమ్ముకుందాం అనుకు నేసరికి అప్పటివరకు చాలా ఎక్కువ స్థాయిలో ఉండే రేట్లు కూడా ఒక్కసారిగా పడిపోతున్నాయి. ఇటీవలి వరకు ఉల్లిపాయల ధర ఆకాశంలో ఉండేది. వినియోగదారులు కొనాలంటే కిలో 60 రూపాయలకు పైగా కూడా వెళ్లింది. దాంతో కిలో ఉల్లిపాయలు కొనుక్కుని వాటినే వారం, రెండు వారాలు కూడా వాడుకోవల్సిన పరిస్థితి తలెత్తింది. కానీ తీరా పంట సీజన్ మొదలై రైతుల చేతికి దిగుబడి వచ్చి, దాన్ని మార్కెట్ వరకు తీసుకెళ్లేసరికి వాళ్లకు కిలో 3 రూపాయల కంటే ఇచ్చేది లేదని వ్యాపారులు కుండ బద్దలు కొట్టి మరీ చెప్పారు.

ప్రతిసారీ ఇలాగే జరుగుతోంది. ఏదైనా ఒక పంటకు రేటు బాగుందని రైతులంతా పెద్ద ఎత్తున ఆ పంట పండించడం, తీరా వాళ్లు మార్కెట్ వరకు తీసుకొచ్చేసరికి దానికి ఏమాత్రం ధర పలకకపోవడంతో ఆ సరుకునంతా రోడ్లమీద పారబో యడం లేదా అక్కడికక్కడే తగలబెట్టడం లాంటి పరిణామాలు చాలాసార్లు చోటుచేసుకుంటున్నాయి. ఇలా అన్నింటి పరిస్థితీ ఇలాగే ఉంటుంది. టమోటా కూడా



మొన్నటి వరకు రీటైల్ మార్కెట్లలోను, రైతు బజార్లలోను కిలో 60-70 రూపాయల వరకు పలికింది. కానీ, మార్కెట్లో మంచి సీజన్ వచ్చేసరికి నాలుగైదు కిలోలకు రూపాయి కూడా చెల్లించిన సందర్భాలు మనకు కనిపిస్తాయి. అసలు కిలో టమోటా పండించాలంటే ఎన్నాళ్లు కష్టపడాలి, భూమికి కౌలు ఎంత చెల్లించాలి, విత్తనాలు ఎంత పెట్టి కొనుగోలు చేయాలి, ఎంతకాలం ఆ మొక్కలను చంటిబిడ్డల్లా సాకాలి.. అన్నాళ్లూ రైతు, వాళ్ల కుటుంబ సభ్యుల పోషణ ఖర్చు ఎంతవుతుంది, ఆ లెక్కన టమోటా ఉత్పత్తి ధర, రవాణా, మార్కెటింగ్, లాభం.. ఇవన్నీ కలుపుకొంటే ఎంత పడుతుంది అన్న విషయాలను పట్టించుకోవాల్సిన ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దాంతో రోడ్ల మీదే సరుకు మొత్తం పారబోసి ఉత్త చేతులతో వెనక్కి తిరిగి వెళ్లడం లాంటి ఘటనలు చాలా సార్లు చూస్తూనే ఉన్నాం. అసలు ఈ పరిస్థితి ఎందుకు వస్తోంది? రైతే రాజు అని, జై జవాన్.. జై కిసాన్ అని ఇచ్చిన నినాదాలకు అర్థం లేకుండా ఎందుకు పోతోంది? దేశంలో మరే ఇతర వర్గానికీ లేని సమస్య రైతుల విషయంలోనే ఎందుకు వస్తోంది? ఈ విషయంలో పాలకులు ఎందు కంత దారుణంగా విఫలం అవుతున్నారు? వాళ్ల సమస్యలకు రుణ మాఫీలు మాత్రమే పరిష్కారం అవు తాయా అంటే ఈ ప్రశ్నలకు సమాధానం ఇచ్చే వాళ్లు ఎవరూ కనిపించడం లేదు. ముఖ్యంగా సన్న కారు, చిన్నకారు రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉంటోంది. రైతులు లేనిదే అసలు ఈ ప్రపంచంలో తినడానికి తిండి కూడా దొరకదన్న కనీస విషయాన్ని కూడా ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాదు. ఉత్పాదక రంగంపై విపరీతంగా దృష్టి సారించి, ఆ రంగానికి బోలెడన్ని సదుపాయాలు, సౌకర్యాలు, రాయితీలు కల్పించి వాళ్లకు తగినంత ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పించడమే కాక వాళ్లు తమ ఇష్టానుసారం ఎంతకు కావాలంటే అంతకు అమ్ముకునే స్వేచ్ఛ ఇస్తున్నారు. తద్వారా వాళ్లు లాభాల మీద లాభాలు ఆర్జించేందుకు ప్రత్యక్షం గానే సహకరిస్తున్నారు. మరి అదే విధానాన్ని రైతుల విషయంలో ఎందుకు అమలుచేయ లేకపోతున్నారన్న ప్రశ్నకు మాత్రం ఎక్కడా సమాధానం రావడం లేదు. దేశంలో రైతులు బాగుపడాలంటే అంతా కలిసి పెద్ద కమతాలు ఏర్పాటు చేసుకోవాలని మాత్రం చెబు తున్నారు. వినడానికి బాగానే ఉన్నా, అమలులో ఇది చాలా కష్టం అవుతుంది. అందుకే ఈ విధానాన్ని కార్పొరేట్ పెద్దలు అందిపుచ్చుకున్నారు. రైతులకు పప్పు బెల్లాలు మాత్రం పెట్టి తాము భారీగా లాభాలు ఆర్జిస్తున్నారు. రైతు బాగుపడితే దేశం చల్లగా ఉంటుందన్న విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా గమనించి, వాళ్లకు మేలు చేసే విధానాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

# 10వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) –** మున్సిపాలిటీపరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ మెరుగు కార్తీక్ వార్డులో విస్తృతంగా పర్యటిస్తు సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావుల సూచనల మేరకు వార్డు పరిధిలోని గవర్నమెంట్ హాస్పిటల్ ప్రాంగణంలో సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా రోగులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలకు పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచనల మేరకు మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అయితే హాస్పిటల్ పరిసరాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ పనులు చేపట్టినట్లు కార్తీక్ తెలిపారు. అదేవిధంగా హాస్పిటల్‌లో ఉన్న శానిటేషన్ పరిస్థితులపై అక్కడి సిబ్బందితో మాట్లాడి, రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, హాస్పిటల్ పరిశుభ్రతను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హరిహర క్షేత్రం చైర్మన్ గందే సదానందం, 10వ వార్డు పెద్దలు సత్యనారాయణ, అంజిబాబు, సంపత్, శ్రీను, వెంకన్న, డాక్టర్ హర్ష వర్ధన్, డాక్టర్ రామ్ నివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టుయు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడిగా బానోతు రామ్ సింగ్



ఇల్లందుఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)–భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టుయు) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ 2026 మార్చి1న కేసముద్రంలో జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్‌లో భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు)తెలంగాణ రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిది. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా బానోత్ రాంసింగ్, ఉపాధ్యక్షులుగా కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి షేక్ మదార్, సహాయ కార్యదర్శి గడ్డం నరసింహ, శాధికారి నక్క సురేష్, కార్యవర్గ సభ్యులుగా, సావడి దుర్గాప్రసాద్, మూతి రాంబాబు, భూక్యా లింగ్యా, సనప రాంబాబు, నెల్లూరి నాగేశ్వరావు, కందుల కృష్ణ, బియ్యని కాంతారావులను జనరల్ కౌన్సిల్ లో ఎన్నుకోవడం జరిగిందని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు మూతి రాంబాబు తెలిపారు.

## హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నాగా సీతారాములు



సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)–హోలీ పండుగ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. సహజసిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు జరుపుకోవాలని,హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు. హోలీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.

## రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో హోళీ



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)– మణుగూరు రేణుకా అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో మంగళవారం హోళీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళా సభ్యులు ఒకరికొకరు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుని వయసు భేదం లేకుండా సంతోషంగా రంగులు చల్లుకున్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ స్నేహ పూర్వకంగా ఉండాలని మహిళా మండలి సభ్యులు ఆకాంక్షించారు.



## ఘనంగా శ్రీ విజ్ఞాన్ వార్షికోత్సవ వేడుకలు

**–క్రమశిక్షణతో కూడిన విద్యకే ప్రాధాన్యం**

**–కరస్పాండెంట్ సాంబశివరెడ్డి**





మణుగూరు రూరల్,సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక గుట్టమాల్లారంలో శ్రీవిజ్ఞాన్ స్కూల్ స్థాపించి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో పంచమ వార్షికోత్సవ మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు జయశ్రీ హాజరై విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు సంప్రదాయ విలువలతో కూడిన విద్య అవసరమన్నారు. అనంతరం సీనియర్ అడ్వకేట్ కందిమల్ల నరసింహారావు మాట్లాడుతూ, విద్యార్థుల ఆసక్తులను గుర్తించి ఆయా రంగంలో ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సప్పిడి సాంబశివరెడ్డి మాట్లాడుతూ శ్రీవిజ్ఞాన్ స్కూల్ లక్ష్యం విజ్ఞానార్జన మాత్రమే గాని ధనార్జన కాదని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో మండలంలో అగ్రగామిగా నిలుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల శంకర్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మీరా హుస్సేన్, ప్రోగ్రాం ఆర్గనైజర్ రోహిత,ప్రిన్సిపాల్ రత్నకుమార్, దుర్గాదేవి, ధనలక్ష్మి, షాజిదా, కిషోర్, ప్రసాదరెడ్డి, సత్యం, డాన్స్ మాస్టర్ సోమేశ్, సాయి, శశి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కూరపాటి



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– హోలీ పండుగ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు

కొత్తగూడెం సూర్య,(మేజర్‌న్యూస్)–జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని స్థానిక కొత్తగూడెం క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు సతీమణి రాజ్యలక్ష్మి, క్లబ్ సెక్రటరీ కోనేరు పూర్ణచందర్‌రావు సతీమణి పద్మావతిల ఆధ్వర్యంలో మంగళవారం హోళి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కామదహనం, కోలాట నృత్యలు నిర్వహించారు. మహిళలు కోలాటాలు వేసి నృత్యాలు చేసి తమ అందాన్ని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజసిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు జరుపుకోవాలని, హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని కోరారు. హోలీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మేకా రత్నకుమారి, కృష్ణకుమారి, పలివెల గాయత్రి, గుమ్మడి సుజన, డాక్టర్ సుగుణ, డాక్టర్ శిరీష, తాటిపల్లి రాజేశ్వరి, అయిత విజయలక్ష్మి, పల్లపోతు కవితలక్ష్మి, పబ్బతి రాణి, పబ్బతి రోహిణి, తదితరులు పాల్గొన్నారు.









# కిన్నెరసాని వైల్డ్ లైఫ్ లో వన్యప్రాణులను సంరక్షించాలి

## -డీఎఫ్ఓ కృష్ణ గౌడ్





ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- కిన్నెరసాని వైల్డ్ లైఫ్ అడవిలో వన్యప్రాణులను సంరక్షించాలని డీఎఫ్ఓ కృష్ణ గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆళ్లపల్లి రేంజ్ కార్యాలయం ప్రాంగణంలో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత వన్యప్రాణుల అటవీ సంరక్షణపై ర్యాలీ చేశారు. తదనంతరం రేంజర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వన్యప్రాణుల సంరక్షణపై ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎఫ్ఓ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మానవ మనుగడ పర్యావరణ పరిరక్షణపై ఆధారపడి ఉందని అన్నారు. అడవిని, అటవీ సంపదలు కాపాడుకునే బాధ్యత కేవలం ఫారెస్ట్ అధికారులదే కాదని ప్రజలందరిదని స్వచ్ఛమైన గాలి వాతావరణంలో సమతుల్యత ఉండాలంటే పచ్చని చెట్లను పెంచాలని మనిషికి ప్రాణవాయువు పచ్చని చెట్లు అడవుల నుంచే వస్తుందని వన్యప్రాణుల సంఖ్య ఇప్పటివరకు చూసుకున్నట్లయితే చాలా వరకు అంతరించిపోయాయని వాటిని కూడా కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని కొన్ని గ్రామాలు సరైన రహదారులు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నాయని, మండల కేంద్రం నుండి అనిశెట్టిపల్లి డబల్ రోడ్డు శాంక్షన్ లో ఉందని దానికి కూడా ఫారెస్ట్ వారు పెద్దవెంకటాపురం గ్రామపంచాయతీకి 11 కేవి లైన్ త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కి అనుమతులు ఇవ్వాలని సర్పంచ్ వజ్జ ఉమా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, డీఎఫ్ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డివో వి.బాబు రేగళ్ల రేంజర్ జస్వంత్ ప్రసాద్, స్థానిక ఎస్సై సోమేశ్వర్, నూతన పాలకవర్గ సర్పంచులు కల్తీ వెంకటేశ్వర్లు, చిన్న పాపయ్య,ఈసం రుక్మిణి,వజ్జ ఉమా,మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, ఫారెస్ట్ సిబ్బంది, బీట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల క్షేమంగా స్వదేశం తిరిగి రావాలి

## -స్థానిక ఆలయాల్లో పూజలు చేసిన నార్లపాటి రాజశేఖర్



అశ్వారావుపేట ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)-ఇరాన్‌లో యుద్ధం జరుగుతున్న వేళరాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్షేమంగా స్వదేశానికి తిరిగి రావాలని ఆయన అభిమాని మాజీ సర్పంచ్ తనయుడు నార్లపాటి రాజశేఖర్ మంగళవారం మండలంలో ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసారు. నాలుగు రోజుల క్రితం తుమ్మల అల్లుడు శేఖర్‌కు దుబాయ్‌లో డాక్టర్లతో సమావేశం ఉండగా సమావేశం పూర్తయిన శేఖర్‌కు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో తుమ్మల హుటాహుటిన మూడు రోజుల క్రితం తన కుటుంబ సభ్యులతో కలిసి దుబాయ్‌కు తరలి వెళ్లారు. ఆ తర్వాత అమెరికా ఇరాన్ పై యుద్ధం ప్రకటించడంతో దుబాయ్ ఎయిర్ పోర్ట్ పై దాడులు జరిగే అవకాశం ఉందన్న నేపథ్యంలో దుబాయ్ నుంచి భారత్ కు విమాన సర్వీసులను నిలిపివేశారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం స్వదేశానికి రావాల్సి ఉన్న తుమ్మల విమానాల నిలిపివేతతో దుబాయ్ లోనే నిలిచిపోయారు. అయితే అక్కడ మంత్రి సేఫ్ గానే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా అశ్వారావుపేట మండలంలో మంత్రి తుమ్మల అభిమాని మాజీ సర్పంచ్ తనయుడు నార్లపాటి సత్యవతి, రాములు తనయుడు. నార్లపాటి రాజశేఖర్‌లు తమ నాయకుడు మంత్రి తుమ్మల క్షేమంగా స్వదేశం రావాలని ఆయా దేవాలయాల్లో ప్రార్థనలు చేసారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యం

## - కాంగ్రెస్ నేత గోపాలరెడ్డి



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని పడమట నర్సాపురం గ్రామంలో ఇందిరమ్మ పథకంలో ఇంటి లబ్ధిదారు జంజీరాల పద్మ ఇంటి స్లాబ్ నిర్మాణ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లేళ్ల గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం గోపాలరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ కబీర్ దాస్, వీరు నాయక్, ఘనప వెంకన్న, బచ్చల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా దేవాలయాల మూసివేత

పాల్వంచ,సూర్య (మేజర్మం న్యూస్)-చంద్రగ్రహణం ను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు మండలపరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి), శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి శ్రీ శివాలయమును ఉదయం 7.30 గం॥ లకు అమ్మవారికి మరియు శ్రీ స్వామివారికి మహానివేదన చేసిన అనంతరం ద్వార బంధనం చేయనైనది. తిరిగి బుధవారం ఆలయాల సంప్రోక్షణ, ప్రాతః కాలపూజలు నిర్వహించి ఉదయం 7.00 గం॥ల నుండి భక్తులకు అమ్మవారి మరియు శ్రీ స్వామివార్ల దర్శనం కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.





# సొంత ప్రతిభతో అనేక ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులు





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకొని గ్రావిటి ప్రీమియర్ స్కూల్లో విద్యార్థులు క్రియేటివిటీ తో సొంత ప్రతిభతో అనేక ప్రాజెక్టను తయారు చేసినట్లు మంగళవారం పాఠశాల యజమాని. బోడ.పూన్య నాయక్ తెలిపారు. అనంతరం ఆయా ప్రాజెక్టల గురించి విద్యార్థులు చాలా చక్కగా వివరించారు. అందులో కొన్ని ప్రాజెక్టులు ప్రతిఒక్కరికి ప్రేరణ ఇచ్చేలాగా ఎంతో అద్భుతంగా తయారు చేశారు. ఈ ప్రాజెక్టులలో సేవ్ ఎర్త్ అనే ప్రాజెక్టు ,సోలార్ సిస్టం అందరి దృష్టిని ఆకర్షించాయి. వీటితోపాటు ఫ్రీ ఎనర్జీ వాటర్ విల్ ,వాల్కనో ,విన్ ఎనర్జీ /విన్ విల్ ,వాటర్ వెరిఫికేషన్ అందరి దృష్టిని ఆకర్షించాయి. వీటి నుండి సేవ్ ఎర్త్ ప్రాజెక్ట్‌కు దాని రూపకల్పన, ప్రజెంటేషన్ కు ప్రథమ బహుమతి ఇవ్వటం జరిగింది .అదేవిధంగా సోలార్ సిస్టం యొక్క ఉపయోగాలు అందరికీ అర్థమయ్యేలా విపులంగా వివరించిన ,తీరు అందరిని ఆకట్టుకున్నాయి. సోలార్ సిస్టం ద్వితీయ బహుమతి , తృతీయ బహుమతిగా ఫ్రీ ఎనర్జీ వాటర్ వీల్స్ కు ఇవ్వడం జరిగిందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ బోడా పుణ్య నాయక్ మాట్లాడుతూ, పిల్లలు అద్భుత శక్తి సామర్థ్యాలను కొనియాడుతూ, వారు చదివిన పాఠ్యాంశములలోని అంశాలను తీసుకొని, ప్రాక్టికల్ గా వారితో ప్రాజెక్టులు చేయించడం వలన ,వారిలో నైపుణ్యాభివృద్ధి చెంది, భవిష్యత్తులో గొప్ప సైంటిస్టులుగా కావడానికి ఈ సైన్స్ ఫెయిర్ అనేది దోహదపడుతుందన్నారు. పిల్లల అభివృద్ధికి అనేక విధాలుగా గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ దోహదపడుతూ, పిల్లల నైపుణ్యాభివృద్ధికి ,రకరకాలైన ప్రాజెక్టులను ఉపాధ్యాయుల సహకారంతో చేయించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టులను చూడటానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో ఆసక్తి కనపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మాచారి ,డైరెక్టర్ బానోతు గంగ, ఉపాధ్యాయులు భవాని ,సునీత, లలిత,కావ్య ,సుధాకర్ ,కీర్తి, సరస్వతి ,శివకృష్ణ ,సుమిత్ర , విద్యార్థుల తల్లిదండ్రులు, నెల్లూరు సత్యం, చిక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## -యాజమాన్యం పై మండిపడ్డ ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి 'రంగయ్య'




కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని ఏఐటీయూసీ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య కోరారు. మంగళవారం శేషగిరిభవన్‌లో మిరియాల రంగయ్య మాట్లాడారు. సింగరేణి సంస్థకు నూతన సి అండ్ ఎండీగా జ్యోతిబుద్ధ ప్రకాష్ రావడం చాలా సంతోషమే కానీ యాజమాన్యం కార్మిక సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సి అండ్ ఎండీ స్థాయి, డైరెక్టర్ స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో అంగీకరించిన విధంగా కార్మిక సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రతి రెండు నెలలకు ఒకసారి డైరెక్టర్ లెవెల్, ప్రతి మూడు నెలలకు ఒకసారి సి అండ్ ఎండీ స్థాయి లెవెల్‌లో గుర్తింపు సంఘంతో సమావేశం ఏర్పాటు చేయాల్సి ఉండగా వాటినికూడా యాజమాన్యం వాయిదాలు వెయ్యడం సరైనది కాదని మండిపడ్డారు. కమిటీల పేరుతో కాలయాపన చేయడం మానుకోవాలన్నారు. మెడికల్ బోర్డు నిర్వహణ లేకపోవడంతో అనారోగ్యంతో ఉన్న కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విధానాన్ని యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సొంత ఇల్లు పథకం, మారుపేర్ల సమస్యలు పరిష్కరించాలని, ఆదాయ పన్నును కోల్ ఇండియా తరహాలో యాజమాన్యమే భరించాలని కోరారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, కొత్తగూడెం ఏరియా సహాయ కార్యదర్శి గట్టయ్య, ఎఐటియుసి నాయకులు చందయ్యా,తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్ మొదటి సంవత్సర ఫలితాల్లో ప్రియదర్శిని విద్యార్థినుల ప్రతిభ

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు సోమవారం విడుదలైన జేఎన్టీయూహెచ్ మొదటి సంవత్సర ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థినులను అభినందిస్తూ వారి కృషిని ప్రశంసించింది. విశ్వవిద్యాలయ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేసింది.కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, ఈ విజయాలు సాధించడానికి అధ్యాపకుల నిరంతర శ్రమ, మార్గదర్శనం మరియు విద్యార్థినుల పట్టుదల ప్రధాన కారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఈ విజయం ఒక్కరోజులో వచ్చినది కాదని, ఇది విద్యార్థినుల నిరంతర శ్రమ, పట్టుదల, క్రమశిక్షణ మరియు సమయపాలన ఫలితమని, మా అధ్యాపక బృందం విద్యార్థినుల పట్ల చూపిన ప్రత్యేక శ్రద్ధ, అదనపు తరగతులు, సందేహ నివృత్తి తరగతులు, మోడల్ పరీక్షలు మరియు నిరంతర పర్యవేక్షణ ఈ విజయానికి బలమైన పునాది అయ్యాయని, ప్రతి విద్యార్థినిలో ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించడం మా కళాశాల విధానమని, విద్య అనేది కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడాలని, అందుకే మా కళాశాలలో అకాడమిక్ శిక్షణతో పాటు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాంకేతిక నైపుణ్యాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, భవిష్యత్తులో కూడా విద్యార్థినులు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి, విశ్వవిద్యాలయ స్థాయిలో ర్యాంకులు సాధించి కళాశాలకు మరింత కీర్తి తీసుకురావాలని తెలిపారు. సిఎస్ఇ విభాగానికి చెందిన పోలంపల్లి షాలిని శ్రీ 9.05 శాతం, అవుల పూజిత మరియు తల్లూరి సుజిత 9.00 శాతం, పొన్నం ప్రియాంక 8.85 శాతం సాధించి విశేష ఫలితాన్ని సాధించారు.ఏఐడీ విభాగానికి చెందిన మొహమ్మద్ రాజిమున్ బేగం 9.15 శాతం, కోడె ఉమ 8.55 శాతం సాధించారు. సిఎస్ఎం విభాగానికి చెందిన ఫహామా తరీన్, యాలక ఉదయశ్రీ 8.85 శాతం, చిక్కుల్ల రామదేవి 8.75 శాతం సాధించారు.




ఈసీఈ విభాగానికి చెందిన బడిషా జాహ్నవి 8.90 శాతం, బండపల్లి ఒలివా క్యాథిన్ 8.48 శాతం సాధించారు.ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరీక్షల్లో మా విద్యార్థినులు అద్భుత ఫలితాలు సాధించడం గర్వకారణం. వారి కృషి మరియు అధ్యాపకుల మార్గదర్శకత ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో మరిన్ని విజయాలు సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

## పులిగుండాలలో అటవీ శాఖ ఉన్నతాధికారులు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



తెలంగాణ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (డెవలప్మెంట్) రత్నాకర్ జౌహరి, తెలంగాణ పెనుబల్లి మండలంలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్లోని పులిగుండల ఎకో–టూరిజం సైట్ను సమగ్రంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధాన సీసీఫ్ తో పాటు ఐఎఫ్ఎస్ సిసిఎఫ్ భద్రాద్రి సర్కిల్లోని భీమా నాయక్, సిసిఎఫ్ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్ డి ఎఫ్ ఒ ఖమ్మం కిష్టా గౌడ్, ఐఎఫ్ఎస్ , భద్రాద్రి కొత్తగూడెం మంజుల ఎఫ్డిఒ, శ్రీనివాస్ రావు ఎఫ్ ఆర్ ఓ లతో కూడిన సీనియర్ ప్రతినిధి బృందం సంబంధిత రేంజ్ ఫీల్డ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాన సీసీఫ్ 40 ఎకరాల పులిగుండల ట్యాంక్, క్యాంప్సైట్ కాటేజీలు టెంట్ వసతి సౌకర్యాలను సమీక్షించింది. హరిత నిధి కింద అమలు చేయబడిన పనుల పురోగతిని ఆయన అంచనా వేశారు. పాలపిట్ట వాచ్టవర్ మరియు జంగిల్ సఫారీ ట్రాక్లను పరిశీలించారు. థర్మల్ డ్రోన్ ద్వారా జంతువుల రాత్రి కదలిక పర్యవేక్షణను పరిశీలించారు.స్థానిక గిరిజన వర్గాల జీవనోపాధి అవకాశాలను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించి, పర్యావరణ పర్యాటక ప్రాజెక్టు దీర్ఘకాలిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి వ్యూహాత్మక నిర్వహించారు.

# సమస్యలపై కౌన్సిలర్ సమరం


- మొన్న స్మశాన వాటిక నేడు ఈదుల చెరువు పరిశీలన
- కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు వెల్లడించిన శ్రీనాథ్ రెడ్డి

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ఎన్నో ఏండ్లగా అపరిష్కృతంగా మారిన సమస్యలకు 32 వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి పరిష్కార దిక్సూచిగా మారాడు. గెలిచిన రెండవ రోజే ప్రజా సమస్యలపై గలమెత్తి.. అక్కడి స్మశాన వాటిక సమస్యను మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాడు. అలాగే ఈ మేరకు మంగళవారం తెల్లవారుజామునే అక్కడి ఈదుల చెరువు వద్ద ఇబ్బడి ముబ్బడిగా కేంద్రీకృతమైన సమస్యలపై దృష్టి సారించారు.ఇందులో భాగంగా...32 వార్డ్ లో ఉన్న మిషన్ భగీరథ ఇన్ టేక్ వెల్ పంప్ హౌస్ నుండి వచ్చే వాటర్ లైన్ స్టార్టింగ్ పాయింట్ వద్ద లీక్ అయ్యి నీరు వృధాగా పోవటాన్ని గుర్తించారు. అలాగే అక్కడ ఉన్న దారి కూడా నడవడానికి వీల్లేకుండా బురదమయం అయ్యి చెరువు కట్ట మీద వ్యాయామం చేసే పాదాచారులకు కూడా ఇబ్బందికరంగా మారుతుండటాన్ని పరిశీలిం చారు. అలాగే చెరువు తూము నుండి వెళ్లే నీరు కాలువలు పూడుకు పోవడం వల్ల కేరళ స్కూల్ దగ్గరలో ఉన్న నివాస ప్రాంతమైన ప్రజల ఇళ్ళ ముందు పరిసర ప్రాంతాలలో నీరు నిలిచి మరియు రోడ్డు మీద నుండి నీళ్లు వెళుతుండటం గమనించారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉన్న ప్రజలు ఇబ్బందులకు గురి



కావడంతోపాటు గతంలో వెంచర్లు వేయడం వల్ల పూడిపోయిన కాలువను తిరిగి పునర్ని ర్మాణం చేపిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా చెరువు కట్ట పైన ఇరు వైపులా ఉన్న దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించే ప్రయత్నం అక్కడున్న సమస్యలను ఆర్డబ్ల్యూ ఎస్- ఇరిగేషన్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏఐవైఫ్ నాయకులు గణపారపు ఉపేందర్, దొంతగాని ఉపేంద ర్, మామిడాల కిరణ్, సిపిఐ నాయకులు గణపారపు లక్ష్మయ్య పాల్గొన్నారు.


भारतीय गैर न्यायिक

बीस रुपये Rs.20 रु.20 TWENTY RUPEES

INDIA NON JUDICIAL

తెలంగాణ तेलंगाना TELANGANA

BEFORE THE SUB/CIRCLE INSPECTOR OF POLICE, II TOWN, KHAMMAM

AFFIDAVIT

I, KOMARAGIRI LAXMI SREENIVASA RAO S/o Ramalingeswara Rao, Age:69 years occu: Retread Employee R/o H.No.7-2-104/23, Road No.3, Sri Krishna Nagar Colony, LB Nagar Post, Chintalakunta, Rangareddi District, presently residing at H.No.6-1-17, VDO's Colony, Khammam city & District, do hereby solemnly affirm and state on oath as follows:

1. That I am the Deponent herein and I know the facts of this affidavit.

2. That I have lost my Original Registered link document bearing No.7221/1986, dated 18/08/1986, while I was proceeding to Xerox Centre VDO's Colony from my house, with best efforts made by me. Therefore, I request your authority may be pleased to enquiry in to the matter and do justice. If any proved false I will be held responsible for any costs and consequences thereof.

That the facts stated above are true and correct to the best of my knowledge and belief

Khammam

Date: 03/03/2026

Deponent

Attestation;-The Deponent solemnly sworn and signed before me, after admitting the facts stated above are true and correct. Hence attested.

Attester/Notary

CH VENKATA RAMANA RAO B.A. LL.B.

ADVOCATE & NOTARY

3/3/2026

# కన్నీరు తుడిచే బాధ్యత ప్రభుత్వానిదే...

-వెలుగుమట్ల భూ నిర్వాసితులకు త్వరితగతిన అక్కడే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి..

-దళారుల దందాలకు చెక్ పెట్టి కాంగ్రెస్ సర్కారు బాధితులకు అండగా నిలవాలి..

-నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఉపాధ్యక్షురాలు,-డాక్టర్ షర్మిళ సంపత్..

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

అప్పులు చేసి నిర్మించుకున్న ఆశల గూడు కూలిపోయిందని ఆవేదన చెందుతున్న వెలుగుమట్ల భూ నిర్వాసితులకు తక్షణమే వారికి కాంగ్రెస్ సర్కార్ న్యాయం చేయాలని నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఉపాధ్యక్షురాలు డాక్టర్ షర్మిళ సంపత్..సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు..అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాల పట్టాలతో పాటు రూ. 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి బాధితుల బాధలను తొలగింపచేయాలని ఆమె డిమాండ్ చేశారు. భూనిర్వాసితుల పట్ల నిర్లక్ష్యం. చేయకుండా వారికి వారు కోల్పోయిన నివాసాలను అక్కడే నిర్మించి వారి నూతన



గృహ ప్రవేశ ఆశయాలను పూర్తి చేసి వారి జీవన యానంలో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వ చర్యలు వుండాలని ఆమె కోరారు. భూ నిర్వాసితులు దళారులను గుడ్డిగా నమ్మి ఆశ్రయించారని, రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదలు రూ. 30 వేల నుంచి రూ. 8 లక్షల వరకు అప్పులు చేసి దళారులకు చెల్లించారని, తీరా ఇల్లు కట్టుకున్నాక అధికారులు వచ్చి కూల్చేయడంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారని, పోగొట్టుకున్న ధనాన్ని తిరిగి వారికి ముట్టజెప్పే విధంగా కాంగ్రెస్ సర్కార్ కృషిచేయాలని ఆమె డిమాండ్ చేశారు. ?చీకటి బతుకుల నుంచి వెలుగుమట్ల వెలుగు కాలనీగా రూపాంతరం చెందే విధంగా వడివడిగా చర్యలు వుండాలని ఆమె కోరారు.

# పదవి విరమణ తర్వాత శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తా





### – పదవీ విరమణ సభలో రిటైర్డ్ యం.ఇ.ఓ యర్రందాసు ప్రభాకర్రావు

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**



పదవి విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో సహజమని, అనంతరం శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తానని సమాజానికి తోడ్పాటు అందించే విధంగా ముందుకు సాగుతానని రిటైర్డ్ య. ఇ. ఓ వై ప్రభాకర్ అన్నారు. 33 సంవత్సరాల సుధీర్ఘ ప్రయాణంలో ఉపాధ్యాయుని గా, మండల విద్యాశాఖ అధికారిగా పని చేసిన వై. ప్రభాకర్ పదవి విరమణ సందర్భంగా శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పుర ప్రముఖులు, విద్యావంతులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వివిధ శాఖల అధికారులు రాజకీయ నాయకులు పాత్రికేయ మిత్రులు హాజరై మాట్లాడారు. సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం ఉందని, సమాజ మార్పుకు గురువుల బోధనలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అలాంటి గురువులు పదవి విరమణ అనంతరం కూడా సమాజోద్ధరణలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఉద్యోగ జీవితం ముగిసిన తర్వాత కూడా తమ సేవలతో మంచి గుర్తింపు నిలుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న వై ప్రభాకర్ చారులత దంపతులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రిటైర్డ్ ఎం.ఈ.ఓ వై ప్రభాకర్ తన మనసులోని భావాలను నలుగురితో పంచుకున్నారు. తను సర్వీసులో ఉన్నంతకాలం అటు ఉపాధ్యాయుని గా ఇటు ఎంఈఓ గా తన బాధ్యతల సక్రమంగా నిర్వహించానని సగర్వంగా తెలిపారు. తన సర్వీస్ కాలంలో ఏ యొక్క ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఎలాంటి హాని తలపెట్టలేదేని,ఎవరిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని తెలిపారు. ఎంఈఓ గా మధిర మండల పరిధిలోని అటు ప్రభుత్వ పాఠశాలలతో, ఇటు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలతో ఎలాంటి అరమరకలో లేకుండా వారికి ప్రోత్సాహం కల్పించానని సభావంగా తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం తన భార్య అయిన చారులత మున్సిపల్ ఎన్నికలలో మధిర మున్సిపాలిటీ 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి కౌన్సిలర్ గా ఎన్నికైనట్లు గుర్తు చేశారు ఎంఈఓ గా పాఠశాల ఉపాధ్యాయులను వెనక ఉండి నడిపించినట్లే తన భార్య అయిన కౌన్సిలర్ చారులతకు సహాయకుడిగా ఉంది తెలంగాణ ముఖ్య ఉపముఖ్యమంత్రి మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క మమ్ములను నమ్మి ఇంత బాధ్యత అప్పగించినందుకు విస్మరించకుండా భట్టి విక్రమార్క ఆశయాలకు అనుగుణంగా మధిర మున్సిపాలిటీ 9వ వార్డు అభివృద్ధికి పాటుపడ తామని దంపతులిద్దరూ సభ వేదికపై మాట ఇచ్చారు. ఎంఈఓ గా ఇంతమంది ఆధార అభిమానులు పొందినందుకు సభపై సన్మాన గ్రహీత రిటైర్డ్ ఎంఈఓ వై ప్రభాకర్ కంటతడి పెట్టి కన్నీటి పర్యంతం అయ్యారు. తనను గౌరవించి పిలవగానే సన్మాన సభకు హాజరైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుర మున్సి పాలిటీ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా మాజీ భద్రాచలం ట్రస్ట్ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి సీనియర్ వైద్యులు డాక్టర్ వి. రామ నాథం, రంగస్థల కళాకారుల అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు , కర్ణాటక రామారావు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బట్లపెనుమర్తి సూర్యనారాయణ, నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ అధినేత బోనగిరి నారాయణరావు, శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ అంజనబాబు, భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకట్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ ఇంట్లో హోలీ సంబరాలు

### –మున్సిపాలిటీ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్

**కల్లూరు, మార్చి 3 (సూర్య న్యూస్) :**

మున్సిపాలిటీ పరిధిలో హనుమతండ గ్రామంలో చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ఇంటి వద్ద హోలీ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మండల ప్రజలకు హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ఐక్యత, ఆనందం మరియు సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందనీ అన్నారు. చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ సమాజంలో సత్సంబంధాలు, ప్రేమాభిమానాలు పెంపొందించడానికి దోహదపడు తుందనీ అన్నారు. రంగులతో ఒకరినొకరు సంతోషంతో అలంకరించు కోవడం ద్వారా భేదాభిప్రాయాలు మరిచి స్నేహసంబంధాలను బలపరు చుకోవాలనే సందేశాన్ని హోలీ ఇస్తుంది అని అన్నారు. వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే ఈ పండుగ ప్రకృతిలో నూతనోత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ నాయక్





ను శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఉస్మాన్, జిల్లా యువజన నాయకుడు ధరావత్ రవికుమార్, నోటి కృష్ణారెడ్డి, ఉబ్బన శ్రీనివాసరావు, శీలం కృష్ణారెడ్డి, లక్ష్మణ్, గూగులోత్ ప్రసాద్, ధరావత్ బాలు తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పండుగకు మరింత శోభ చేకూర్చారు.

# చంద్రగ్రహణం సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయం మూసివేత

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలా పురం శ్రీ వెంకటేశ్వర స్వా మి వారి ఆలయం మంగ ళవారం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మూసివేసి న్నట్లు ఆలయ ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో రోజువారి జరిగే అన్ని పూజా కార్యక్రమాలు ఉదయం 9 గంటల లోపు పూర్తి చేసినట్లు తెలిపారు. మూడో తేదీ మంగళవారం సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్నందున స్వామివారి ఆలయం మంగళవారం ఉదయం 9 గంటలకు ద్వారబంధనం చేసి మరుసటి రోజు అనగా 4 తేదీ బుధవారం రోజున ఆలయ శుద్ధి,సంప్రోక్షణ చేసి ఉదయం 9 గంటల నుండి భక్తులకు శ్రీ స్వామివారి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. దీనిని భక్తులు గమనించి ఆలయానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ,వేద పండితులు విజయకృష్ణ,చక్రధర్, సోమయ్య,కృష్ణ ప్రసాద్, వెంకటేశ్వరరావు,సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

# కారేపల్లి వెంకటసాయి నగర్‌లో ఘనంగా హోలీ వేడుకలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి3ఊకారేపల్లి శ్రీ వెంకట సాయి నగర్ లో హోలీ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామున,కామ దహనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులు,యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని.. రంగులు పులుముకుంటూ హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించడంతో...శ్రీ వెంకట సాయి నగర్ లో అందరూ ప్రభుత్వ ఉద్యోగులు ఉండటం, వారికి సెలవు దినం కావడంతో.. మంగళవారమే హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో.. శ్రీ వెంకట సాయినగర్ అధ్యక్ష కార్యదర్శులు జి రాంబాబు, ఈసం భాస్కర్, చాందావత్ లక్ష్మణ్, చందాబాత్ నాగేష్, పొదెం రాజు, శంకర్,లక్ష్మణ్, రామారావు,ఈశ్వర్, నాగేశ్వరరావు, దుర్గయ్య, రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.







# పంచాయతీ కాంప్లెక్స్ మరమ్మతులకు గ్రామసభ తీర్మానం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**







కారేపల్లి మండల పరిధిలోనే విశ్వనాథ పల్లి గ్రామపంచాయతీ లో గల పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ కు సంబంధించి మరమ్మతులు చేపట్టేందుకు గ్రామసభ ఆమోదం తెలిపింది. మంగళవారం ఈ సందర్భంగా కారేపల్లి క్రాస్ రోడ్డులోనే కాంప్లెక్స్ షాపింగ్ ను సర్పంచ్ ఇస్లావత్ రాజు,వార్డు సభ్యులు బొగ్గరపు ముఖర్జీ పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా విడుదలైన నిధులతో షాపింగ్ కాంప్లెక్స్ కు సంబంధించి షెటర్లు, రిపేరు,భవనానికి సంబంధించిన మరమ్మతులు చేపట్టేందుకు పరిశీల చేయడం జరిగిందని సర్పంచ్ రాజు,వార్డు సభ్యులు ముఖర్జీ తెలిపారు. త్వరలోనే పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పాలన భేష్..

**-ఖమ్మం జిల్లాలో త్రిమూర్తుల పాలన దక్షతతో పరుగులు పెడుతున్న ప్రజాపాలన.. -మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సంక్షేమంతో ప్రజా పాలనకు తెలంగాణ ప్రజల హర్షాతిరేకాలు..,-ఇందిరమ్మ ఇండ్లు, నిరుపేదలకు మెరుగైన వైద్యం అందిస్తూ ముందుకు సాగుతున్న ప్రజా పాలన.., -ప్రజా పాలన పురోగతిని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డే పరిశీలిస్తానని చెప్పడం ప్రభుత్వ పాలనకు పారదర్శకత..**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**









గత ప్రభుత్వంలో ప్రజలు వారి పాలనతో విసిగివేసారి ప్రజా పాలనకు తమ ఓటు ద్వారా ఆమోదం పలికి శ్రీకారం చుట్టి నేడు సంక్షేమ ఫలాలను పొందుతూ ప్రజలు అనుభవిస్తూనే ఉన్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదని, సాక్షాత్తు తెలంగాణ ప్రజలే పేర్కొంటున్నారు..ప్రజలు కోరుకున్న మార్పును స్వాగతిస్తున్నందునే వరుస ఎన్నికల్లో తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని, వారికి మరింత మంచి చేసేందుకు ముందుకు సాగుతూ తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. పారదర్శకత, జవాబు దారీతనంతో ప్రజలకు కోరుకున్న మార్పును అందిస్తామనే హామీ తోనే ప్రజా ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిందని సీఎం పేరొ క్న్న విషయం విధితమే. . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్ప డి రెండేళ్ల మూడు నెలలైందని, ఇప్పటివరకు సాధించిన విజయాలను నిజాయతీగా అంచనా వేసుకుని, ఎక్కడ లోటుపా ట్లు ఉన్నాయో గుర్తించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించడం జరిగింది. మిగిలిన రెండేళ్ల తొమ్మిది నెలల పరిపాలన కాలంలో చేపట్టాల్సిన పనులపై కార్యాచరణ రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో 'ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం చేపడుతున్నాం.అని సీఎం చెప్పారు. గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు మార్చి 6 నుంచి జూన్ 12 వదరు 99 రోజులపాటు ఈ ప్రణాళికను అమలు చేయా జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దీనిని బాధ్యతగా నిర్వర్తించాలని కూడా దిశ నిర్దేశం కూడా చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక లోగో తయారు చేసి రాష్ట్రమంతటా 99 రోజుల పాటు నిర్వహించాల్సిన ప్రత్యేక కార్యక్రమాలపై సీఎస్ షెడ్యూల్ రూపొందించాలనీ, రాబోయే 99 రోజులూ దస్త్రాల పరిష్కారంపై కార్యాలయాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలనీ, 'ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' పురోగతిని వ్యక్తిగ తంగా తానే రోజూ పరిశీలి స్తానని చెప్పడం సాక్షాత్తు సీఎం చెప్పిన అంశాన్ని యావత్ తెలం గాణ రాష్ట్ర ప్రజలు హర్షిస్తున్నారు.. శనివారం సచివాలయంలో అన్ని శాఖల కార్యదర్శులతో హైదరాబాద్లో సీఎం సమీక్ష కూడా నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ఎన్నిక నిర్వహించిన కూడా హస్తం పార్టీ తమ హవాను చూపించడంలో , విపక్షాలకు వెన్నులో వణుకు పుట్టించడంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్రరెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల కృషి మాటల్లో చెప్పలేనిది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాల అంశంలో నిరుపేద ప్రజలకు పథకాలను చేరువ చేయడంలో ఇద్దరు మంత్రులు ఒక డిప్యూటీ సీఎం అహర్నిశలు కృషి చేస్తూ పేద ప్రజల పక్షాన నిలుస్తూ అద్భుత ప్రజాపాలనకు వీరు భాగస్వామ్యం అవుతూ... సీఎం రేవంత్ రెడ్డి సూచనలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు..

**వివరాలు..**మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ...అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్.. ప్రణాళిక శాఖ ఈ కార్యక్రమానికి నోడల్ శాఖ గా వ్యవహరిస్తుంది.

ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం... మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం ..మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమం
జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక

## శాఖల వారీగా 10 వివిధ థీమ్ లతో 99 రోజుల కార్యక్రమం

1. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత. ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ పైళ్ల క్లియరెన్స్ ,2. ఆరోగ్యం ,3. అరైవ్.. అలైవ్ ,4. సంక్షేమం ,5. పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట ,6. రైతు సంక్షేమం.. వ్యవసాయం ,7. విద్య ,8. యువత.. క్రీడలు ,9. మహిళలు ,10. పర్యావరణం. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీపీజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీపీజీ శివధర్రెడ్డితోపాటు అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# అడుగుకు గంగమ్మ

**సూర్య ప్రతినిధి ఖమ్మం**





రాష్ట్రంలో గత నాలుగు నెలలుగా వర్షాల జాడ లేకపోవడంతో భూమిలోకి నీరు ఇంకే శాతం పూర్తిగా తగ్గిపోయింది. దీంతో రాష్ట్రంలో భూగర్భ జలం మట్టం నెల నెలకు పడిపోతుంది. సగటు భూగర్భ జలమట్టం నెలకు దాదాపు మీటర్ వరకు తగ్గుతుంది 2025 డిసెంబర్ లో 5.30 మీటర్లు ఉండగా ఈ ఏడాది జనవరిలో 6.27 మీటర్లుగా నమోదయింది ఈ రెండు నెలల మధ్య ఉన్న నీటిమట్టాన్ని పోల్చితే 0.97 మీటర్లు పడిపోగా అంతకుముందు నవంబర్ డిసెంబర్ నెలల మధ్య పోలిస్తే సున్నా0.89 మీటర్లు తగ్గింది. ఇది సాధారణమైనప్పటికీ వ్యవసాయానికి యాసంగిలో వినియోగం వేసవికాలం వల్ల మరింత లోతుకు వెళ్లే అవకాశాలున్నాయి. ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ నీటి వనరులు అడుగంటటం బోర్లపై ఆధారపడటం పెరుగుతుంది. రానున్న కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటిని పొదుపుగా వినియోగించాలని భూగర్భ జల వనరుల శాఖ అధికారులు సూచిస్తున్నారు. అయితే 2025 జనవరితో పోలిస్తే ప్రస్తుత జనవరిలో ఒకటి పాయింట్ 19 మీటర్ల పైనే ఉంది. ఈ సీజన్లో భారీ వర్షాలు కురవడంతో పరిస్థితి మెరుగ్గా ఉంది. రాష్ట్ర భూగర్భ జల వనరుల శాఖ ఇందుకు సంబంధించిన గణాంకాలను విడుదల చేసింది. 2025 జనవరి తో పోల్చితే ఏడాది జనవరిలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2.0 మీటర్లు జయశంకర్ భూపాలపల్లి 0.59 ఖమ్మం జిల్లాలో 0.09 మీటర్లు పడిపోయింది ఈ సంవత్సరం జనవరిలో ఖమ్మంలో నీటిమట్టం ఉపరితలో నుంచి 3.5 మీటర్లు ఉండగా వికారాబాద్ జిల్లాలో అత్యంత లోతులో 9.82 మీటర్ల వద్ద ఉంది 12 జిల్లాల్లో ఐదు మీటర్ల పైన 21 జిల్లాల్లో 5-10 మీటర్ల మధ్య ఉంది డిసెంబర్ తో జనవరి నీటిమట్టాలను పోల్చితే నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 2.36 మీటర్లకు పడిపోయింది కామారెడ్డి జిల్లాలో 1.72 మెదక్ 1.57 సిద్దిపేట ఒకటి పాయింట్ 58 వికారాబాద్ ఒకటి పాయింట్ 48 సంగారెడ్డి 1.43 మహబూబ్ నగర్ 1.30 మీటర్ లోతుకు మట్టం పడిపోయింది అన్ని జిల్లాల్లోనూ తగ్గుదల కనిపిం చింది. మిగిలిన 30 జిల్లాల్లో 0.1 నుంచి 4.51 మీటర్ల వరకు పెరుగుదల నమోదు అయింది రాష్ట్ర సాధారణ వర్షపాతం 850 ఒక మిల్లీమీటర్ల కాగా గత ఏడాది జూన్ నుంచి ఏడాది జనవరి వరకు 1.178 మిల్లీమీటర్లు అంటే37% ఎక్కువ నమోదయింది. "ఏనిగండ్ల శ్రీనివాస్ రావు" సీనియర్ జర్నలిస్ట్..

# వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కు ఘన సన్మానం..

**సూర్య మేజర్ న్యూస్**

**వైరా టౌన్ :-**





వైరా లో 9, 13 వార్డుల నందు వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కు ఘన సన్మానం.. వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా నిమతులైన కట్ల సంతోష్ ను మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు మరియు 13వ వార్డుకు చెందిన ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి, కేకులు కట్ చేసి, శాలువాలతో సన్మాని ంచారు. యువకుడిగా స్థానిక శాసన సభ్యులు మాలోతు రామదాసు నాయక్ గారు కట్ల సంతోష్ కు వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చేసే అవకాశం కల్పించి మంచి నిర్ణయం తీసుకున్నారని వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ఎప్పుడు కట్ల సంతోష్ అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చటంలో ముందుండాలని వారి ఆకాంక్షించారు సన్మానించిన వారిలో చెరుకూరి పుష్పావతి, పైడిపల్లి జ్యోతి, చెరుకూరి రాధిక, బొల్లెపల్లి సుధారాణి, జేష్ఠ జ్యోతి, ఈదర నీలిమ, దండాల నాగమణి, కొరివి పద్మ, కర్నాటి వాని, పుంజునూరు రజిత, ఈదర కళావతి, 13వ వార్డుకు చెందిన మహిళలు మాదినేని నాగరాణి, పోశం కళ్యాణి, తోట. పుష్ప, బీరెల్లి మంగమ్మ, ఎస్కే.షాహిన్, పఠాన్ ఫరీదా, బుడిగి. రాధమ్మ, మణి తదితరులు పాల్గొన్నారు

# బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శిని ఘనంగా సన్మానించిన గ్రామ పెద్దలు

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–**

మండలపరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తన సొంత జిల్లాకు బదిలీ అయ్యారు. పంచాయతీ పరిధిలో మూడు సంవత్సరాల పాటు నిబద్ధతతో ప్రజలకు సేవలందించిన ప్రవీణ్ కుమార్‌ను గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు.పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు శాలువా కప్పి సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. గ్రామాభివృద్ధికి చేసిన సేవలను గ్రామస్తులు ప్రశంసించారు. కార్యదర్శిగా పనిచేసిన కాలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చారని పేర్కొన్నారు. అనంతరం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొల్లు మల్లారెడ్డి, కమటం



వెంకటేశ్వరరావు, ముసుకు శ్రీనివాస్ రెడ్డి, కమటం నరేష్, కొండ బత్తుల ఉపేందర్, పర్వత నరేష్, తోట వేణు, పినీ కేసి సుధాకర్ రెడ్డి వార్డు సభ్యులు తోట చైతన్య, రాముడి సాంబార్ రెడ్డి, యువజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అభినందనీయంగా నేత్రదానం

**– నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఆ యువతి మరణించినా తన రెండు కండ్లు మరోకరికి కంటి చూపై ఈ లోకాన్ని చూడబోతున్నాయి. ఇంటి బిడ్డను కోల్పోయి దుఃఖ సాగరంలో ఉన్నపటికీ ఆ తల్లిదండ్రులు తీసుకున్న నిర్ణయం మరొకరికి చూపును ప్రసాదించనున్నాయి. ఏదులాపురంమున్సిపాలిటీ 30వ వార్డుకు చెందిన సోమంచి నరసింహ– గిరిజకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తెకు వివాహం అవ్వగా చిన్న కుమార్తె శ్రీ వల్లి(30) పుట్టుక నుంచే అనారోగ్యానికి గురయ్యింది. తల్లి కడుపులో ఉన్నప్పుడే ఉమ్మ నీరు తాగడంతో బ్రేన్ సమస్య ఏర్పడి మంచానికే పరిమితం అయ్యింది. అటు తర్వాత కొంచెం కొలుకొని, వికలాంగత్వంతో డిగ్రీ ఫస్ట్ ఇయర్ వరకు చదివింది. ఈ నేపథ్యంలో పూర్తిగా ఆరోగ్యం క్షీణించి ఇంట్లోనే ఉంటూ మంగళవారం మృతి చెందింది. కాగా తల్లిదండ్రులు పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా చైతన్యంగా ఆలోచించారు. అన్నం ఫౌండేషన్కు తమ కుమార్తె రెండు కండ్లను దానం చేశారు. విషయం తెలుసుకున్న సిపిఐ



జిల్లా కార్యదర్శి దండి సురేష్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 28,30 వార్డుల కౌన్సిలర్లు దండి రంగారావు, దండి శ్రీజ, స్థానికి సిపిఐ నాయకులు గుడివాడ శ్రీను, సురభి సాయి, నాగమణి టీచర్, అయ్యగారు,రమేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా ఘనంగా హోలీ వేడుకలు

**–హోలీ రంగుల కేళి అంటూ పెద్ద చిన్న యువత చిందులు**

**–హోలీ వేడుకల్లో వైస్ చైర్మన్ కట్ల సంతోష్**

**వైరా సూర్య ఆర్ సి :–**

వైరామండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో పట్టణంలో సాంప్రదాయ బద్ధంగా హోలీ పండుగ ఘనంగా నిర్వహించారు వసంతోత్సవంగా జరుపుకునే రంగుల పండుగను సంతోషంగా ఆనందంగా చిన్న పెద్ద తేడా లేకుండా హోలీలో యువత హోలీ ఉత్సవాల్లో ఉత్సాహంగా ఉల్లాసంగా కూలీలు జరుపుకున్నారు ముఖ్యంగా మండల లోని యువత జోష్ తో హోలీ సంబరాల్లో మునిగి తేలారు వయసుతో సంబంధం లేకుండా రంగుల పండుగ నిర్వహించారు వైరా పట్టణంలో యువకులు చిన్నారులు తీన్మార్ డాన్సులతో ధూమ్ దాముగా అందరూ కలిసి కేకలు, కేరింతలు రంగులు జల్లుకుంటూ అందరు ఒకచోట చేరి హోలీ రంగులు పూసుకుంటూ డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ తమ స్నేహితులతో హోలీ హోలీ రంగుల కేళీ అంటూ హోలీ పాటలు పాడుకుంటూ ఆనందంగా సంబరంగా రంగుల వేడుకలు జరుపుకున్నారు మండలంలోని విప్పలమడక గొల్లపూడి తాటిపూడి రెబ్బవరం సిరిపురం వైరా మున్సిపాలిటీ పరిధిలో ఐదో వార్డు లో ఇందిరమ్మ కాలనీ చెందిన యువకులు రంగుల పండుగను వార్డులు ఘనంగా జరిపారు 13వ వార్డులో స్థానిక యువత మహిళలు యువకులు పెద్ద చిన్న తరతమ భేదం లేకుండా రంగులు చల్లుకొని బకెట్లకొద్దీ రంగు నీళ్లతో చల్లుకొని సంబరాలు చేసుకున్నారు సోమవారం కామ దహనం మంగళవారం హోలీ పండుగ జరుపుకున్నారు వైరాలోని 20 వార్డుల్లో కౌన్సిలర్లు నూతన ఉత్సాహంలో హోలీ సంబరాలు మిన్నంటాయి హోలీని కామన పున్నమి అని పిలుస్తారు. సాధారణంగా హోలీ శీతాకాలంలో చివరలో ఫిబ్రవరి లేదా మార్చి నెలలో పాల్గొన్న మాసం పౌర్ణమి రోజున వస్తుంది. కొన్ని



రోజుల తర్వాత పాల్గొన్న బహుళ పంచమి పండుగ ముగిస్తారు వసంత రుతువు ప్రారంభం కావడంతో చెట్లు ఆకులు ర్యాలీ చిగురిస్తాయి ఈ కాలంలో చెట్లు వివిధ రకాల పూలు పూసి మొదలగు చెట్లు పూలు ఎర్రగా అందంగా కనిపిస్తాయి సహజ సిద్ధమైన రంగులు తయారు చేసుకుని ఒకరిపై ఒకరు చల్లుకొని హోలీని జరుపుకుంటారు మన జీవితం రంగులు మయం కావాలని ఎన్ని కష్టాలు నష్టాలు బాధలు కన్నీళ్లు ఒడిదుడుకులు ఎన్ని వచ్చిన ఎదుర్కొంటూ జీవితంలో నిలబడితే మన జీవితమంతా రంగులు మాయం అవుతుందని పెద్దలు చెబుతుంటారు భారతదేశ సంస్కృతిలో భాగం హోలీ అని హిందూ ధర్మంలో పండుగకు పరమార్థం ఉంటుందని అంటారు బాలకృష్ణుని పాల్గొనమాసంలో పూర్ణిమ తిథులలో వేసినట్లు పురాణాలు చెబుతున్నాయి హోలీ రోజున శ్రీకృష్ణుడు ప్రతిమను ఉయ్యాలో పెట్టి రంగుల పూలి మిన్నట్లుగా కూడా చెబుతుంటారు. హోలీ పర్వదిన సందర్భంగా హిందూ సాంప్రదాయంగా దేవాలయాలు పూజలు నిర్వహించారు

**హోలీ సంబరాల్లో వైస్ చైర్మన్ కట్ల సంతోష్**

13వ వార్డులో హోలీ పండుగ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ హోలీ వేడుకలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటిపై వెలుగు చెడుపై మంచి దుఃఖంపై ఆనందం సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుందని అన్నారు ఈ సందర్భంగా మున్సిపాలిటీ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే మా కర్తవ్యం

**–సర్పంచ్ మోకాళ్ళ చంద్రశేఖర్**

**ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)–**



మండల పరిధిలోని రామంజిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ మోకాళ్ళ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ గొగ్గెల అనూష ఆధ్వర్యంలో ఇప్పనపల్లి పలు గ్రామాలలోని పలు వీధులలో అధ్వానంగా ఉన్న రహదారులకు అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తూ గ్రావెల్ మట్టి రోడ్లు పోయిస్తున్నారు. గెలిచిన వెంటనే నెలల వ్యవధిలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే మా కర్తవ్యమని సర్పంచ్ శేఖర్ కోరారు.

# సులభ్ కాంప్లెక్స్‌లు సమయపాలన పాటించాలి

**– చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్**

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–**



పట్టణంలో నిత్యం రద్దీ గా ఉండే ప్రాంతాలలో సులబ్ కాంప్లెక్స్ లు సమయపాలన పాటించాలని ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ తెలిపారు. జగదంబ సెంటర్‌లో గల మున్సిపల్ సులభ్ కాంప్లెక్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్ణీత సమయానికి తెరవక పోవడం వల్ల మహిళలు మరియు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చైర్‌పర్సన్ కి ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై వెంటనే స్పందించిన చైర్‌పర్సన్ సంబంధిత అధికారితో మాట్లాడి, సులభ్ కాంప్లెక్స్‌ను నిర్దేశిత సమయానికి తప్పనిసరిగా ప్రారంభించాలనీ, పరిశుభ్రత మరియు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనీ ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చైర్‌పర్సన్ తెలిపారు

# పారిశుద్ధ్యానికి నడుం బిగించిన పట్వారి గూడెం సర్పంచ్ కూరం అర్జునరావు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –**



మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామపంచాయతీ సుధా పల్లి గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కన అపరిశుభ్రంగా ఉండటంతో సర్పంచ్ కూరం అర్జునరావు పారిశుద్ధ్య కార్యక్రమానికి మంగళవారం నడుం బిగించారు. ఈ సందర్భంగా అస్తవ్యస్తంగా ఉన్న ప్రధాన రహదారులను డోజర్ సహాయంతో శుభ్రం చేసి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించారు. ఈ క్రమంలోనే గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి బ్లీచింగ్ లు తరలించి గ్రామపంచాయతీ పారిశుద్ధ్యంలో నిమగ్నమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నివసించే ప్రజలు వారి నివాసాల మధ్య ఎటువంటి చెత్తాచెదారాన్ని వేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలను కోరారు.

# ముగిసిన డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరాలు

### –ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ హాజరు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

గత నెల ఫిబ్రవరి 21 వ తేదీ నుండి వికారాబాద్ జిల్లా హరిత గార్డెన్ లో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరాలు మార్చి 2 వ తేదీతో ముగిసిందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఈ ముగింపు కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, భావి భారత ప్రధాని లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నేడు దేశంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు గురించి వివరించడం జరిగిందని తెలిపారు.దేశంలో ఉన్నటువంటి స్థితిగతులు భవిష్యత్తులో భారతదేశం ఎదుర్కోబోతున్న సమస్యల పైన, అదేవిధంగా నేడు దేశంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కుంటున్న అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం గురించి ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు పై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది అని తెలిపారు.అదే విధంగా మతతత్వ పార్టీల నుండి ఈ దేశాన్ని ఎలా కాపాడుకోవాలి, బడుగు బలహీన వర్గాలు ముఖ్యంగా మైనారిటీలు, స్త్రీలు ఈ దేశం లో ఎదుర్కొన్నటువంటి అనేక సమస్యలు సవాళ్లు, కాంగ్రెస్ పార్టీని గ్రామాల నుండి ఎలా బలోపేతం చేయాలి, పార్టీ నిర్మాణం గ్రామాలనుంచి రాష్ట్రం వరకూ నిర్మాణం ఎలా ఉండాలి, అలాగే అమెరికా చైనాల ఆధిపత్యంలో బలవుతున్న చిన్న చిన్న దేశాలు అలాగే అమెరికాకు వత్తాసు పలుకుతున్న నరేంద్ర మోడీ భవిష్యత్తులో భారతదేశం అనేక సమస్యలు సామాజిక ఆర్థిక సమస్యల గురించి మతతత్వ పార్టీల నుంచి పొంచి ఉన్న ప్రమాదం గురించి దేశంలోని వనరులన్నీ అంబానీ అదానీ ల పరం ఎలా చేస్తున్నారు, భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో అలాగే దేశంలో గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యలు, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సినటువంటి




చట్టపైనటువంటి చర్యలు మీద సుదీర్ఘంగా దాదాపు మూడు గంటలపాటు రాహుల్ గాంధీ వివరించడం జరిగింది అని తెలిపారు. ముఖ్యంగా స్వాతంత్ర్యం రాకమందు, వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పాత్ర కాంగ్రెస్ పార్టీ అవశ్యకత,నాయకత్వం ఎలా ఉంది అనేటువంటి అనేకంశాలపై రాహుల్ గాంధీ క్లుప్తంగా వివరించడం జరిగింద న్నారు.రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి కె టి ఆర్ కు లేదని అన వసర ఆరోపణలు చిల్లరగా మాట్లాడటం మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హితవు పలికారు.

# పుర చైర్మన్‌కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్

### –పుర చైర్మన్ నివాసంలో శాలువాలతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 3 :**

పవిత్ర హోలీ పర్వదినం సందర్భంగా కల్లూరు పురపాలక చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ కు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ పుర పరిధిలోగల హనుమా తండాలో తన నివాస గృహంలో మంగళవారం చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలుసుకుని ప్రత్యేకంగా హోలీ శుభాకాంక్షలు తెలియజేసి చైర్మన్కు ముందుగా పుష్పగుచ్చాన్నీ ఉస్మాన్ అందజేశారు అనంతరం చైర్మన్ కు ఉస్మాన్ తో పాటుగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఉస్మాన్ పట్టణంలోని పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు అట్టి సమస్యల పై చైర్మన్ దరావత్ మోహన్ నాయక్ సానుకూలంగా స్పందించి తప్పకుండా మీరు నా దృష్టికి తీసుకువచ్చిన పట్టణంలోని ప్రతి సమస్య పై సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంత్రి పొంగులేటి మంత్రి తుమ్మల సహాయ



సహకారాలతో అట్టి సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించి తప్పకుండా న్యాయం చేస్తానని చైర్మన్ మోహన్ నాయక్ పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ కు భరోసా కల్పించారు అనంతరం చైర్మన్ ఇచ్చిన విందును వారు ఆరగించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు దామాల రాజు ఉప్పన శ్రీనివాసరావు యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు ప్రసాదు నోటి కృష్ణారెడ్డి ఇబ్రహీం చైర్మన్ అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూదాన్ నిర్వాసితులను ఇండ్లలోకి పంపే వరకు పోరాటం చేస్తాం

### – తుమ్మల , శ్రీనివాస్ రెడ్డి , భట్టి పేదల పక్షమే అంటే మా పోరాటం లో భాగస్వామ్యం కావాలి.

### –బీసీ , ఎస్సీ , ఎస్టీ రాష్ట్ర జేఏసీ చైర్మన్ విషాదారన్ మహరాజ్





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

వెలుగుమట్ల భూదాన్ భూమిలో నిరాశ్రయులైన బాధితులను అంబేద్కర్ భవన్లో బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజు పరామర్శించినారు .వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇండ్లు కూల్చబడిన ప్రదేశాన్ని సందర్శించి బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని మీరు ధైర్యం గా ఉండాలని అన్నారు . బాధితులందరూ సంఘటితంగా ఉండి అన్ని పార్టీలతో ఉమ్మడి కార్యాచరణ కమిటీని వేసి నిర్వాసితులకు వెలుగుమట్లలోనే ఇల్లు కట్టించే వరకు న్యాయపరమైన ప్రజాస్వామ్య పోరాటం కొనసాగిస్తామని పోరాట కమిటీని అన్ని పార్టీల తో ఏర్పాటుచేసి పేదలకు ఇండ్లు కట్టించి వారినీ ఇండ్లలోకి పంపించేంతవరకు వెనకడుగు వేసేది లేదని బీసీ ఎస్సీ ఎస్ టి రాష్ట్ర



చైర్మన్ విశారదన్ మహరాజ తెలియజశారు . అగ్రవర్ణ ఆధిపత్యంలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు నిలవా నీడ లేకుండా చేసిన ప్రభుత్వం దోషిగా నిలబడిందని వెంటనే వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పొడకంటి రాంబాబు , ఖమ్మం జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వర రావు , కో కన్వీనర్లు జక్కుల రాజేష్ , కటకం వెంకటలక్ష్మి , వీర్నారీ మహిళ జిల్లా అధ్యక్షులు పి ఆర్ ఆర్ దేవి , ఆంటోనీ సురేష్ , కొర్లపాటి వీర రాఘవులు , నాగేశ్వరావు , నర్ల శేషయ్య ముదిరాజ్ , రావుల హనుమంతరావు ముదిరాజ్ పాల్గొన్నారు.

# కారేపల్లి రేంజ్‌లో ఘనంగా ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ వేడుకలు..

### – అడవులను రక్షించండి.. వన్యప్రాణులను కాపాడండి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కారేపల్లి మార్చి3ఊఅడవులను రక్షించండి..వన్యప్రాణులను కాపాడండి..వన్యప్రాణులు మొక్కల ప్రాముఖ్యతను చాటిచెప్పే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని డబ్ల్యూ డబ్ల్యూడి పురస్కరించుకొని,నేడు కారేపల్లి రేంజ్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మానవ జీవనానికి మద్దతు ఇవ్వడంలో వన్యప్రాణుల పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.?ముఖ్య అంశాలు..?ఈ ఏడాది ఇతివృత్తం దేమ్స్ 2026 ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా “ఔషధ మరియు సుగంధ మొక్కలు: ఆరోగ్యం, వారసత్వం జీవనోపాధిని సంరక్షించడం” అనే నినాదంతో ఈ వేడుకలు జరిగాయి.?ప్రజల భాగస్వామ్యం: కారేపల్లి రేంజ్ అటవీ శాఖ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అటవీ సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు.?అధికారుల సందేశం: ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ..భావి తరాల మనుగడ కోసం జీవవైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.మెరుగైన భవిష్యత్తు కోసం ప్రకృతిని మరియు వన్యప్రాణులను రక్షించుకుందాం అనే ప్రతిజ్ఞతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి.ఎపాఫ్రోడిటస్డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆయేషా కుదూసియా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి చక్రవర్తి, పి కిషోర్ కుమార్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ఉష, వీరన్న ,పద్మ ,సైదా ,గాంధీ , పుష్పలత ,నాగరాజు , సిద్ధారావు బాపయ్య కవిత.....ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ బాలికల కళాశాల వసతిగృహం(బి) లో హోలీ పండుగ సంబరాలు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం నగరం లోని ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహం (బి) హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళాశాల విద్యార్థిని లు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ, అందరి జీవితాలు రంగుల మాయం కావాలని ఆకాంక్షిస్తూ వేడుక జరుపుకొన్నారు.ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారిని ఎం.కోమలి మాట్లాడుతూ హోలీ రంగుల పండుగను వేసవి కాలంలో ప్రతి సంవత్సరం ప్రజలు రంగురంగుల కలర్స్ తో దేశంలో అన్ని వర్గాల ప్రజలు నిర్వహిస్తుంటారని ,ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ప్రతిరోజు అందరి జీవితాల్లో హోలీ పండుగ కావాలని కోరుకుంటూ కుల,మతాలకు అతీతంగా ప్రజలందరూ సమానమేనని, తారతమ్యాలు లేకుండా ఐక్యమత్యంతో కలిసి పోవాలని కోరుకుంటూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని అన్నారు. అందులో భాగంగానే మా ఎస్సి బాలికల కళాశాల వసతి గృహం (బి) ఖమ్మం నందు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోవసతి గృహ సంక్షేమ అధికారిని యం.కోమలి, హాస్టల్ విద్యార్థినిలు,సిబ్బంది రంగురంగుల తో హోలీ పండుగను నిర్వహించడం జరిగింది.

# చనిపోయి కూడా ఇతరులకు చూపునివ్వడం గొప్ప మానవత్వం

**-మృతురాలి తల్లిదండ్రుల సమక్షం లో కళ్ళు దానం**

**-అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు,సి.పి.ఐ జిల్లా సెక్రటరీ దండి సురేష్ అభినందనలు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరం ఏదులాపురం మున్సిపల్ పరిధి ఆటోనగర్ ప్రాంతం సాయి బృందావన్ నగర్ కి చెందిన సోమంచి సాయి శ్రీవల్లి (27సంవత్సరాలు) మృతి చెందగా మృతురాలి కళ్ళ దానం చేయమని మృతురాలి తల్లిదండ్రైన తండ్రి సోమంచి నరసింహం రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్ తల్లి సోమంచి గిరిజ అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుకి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం శ్రీనివాసరావు ఐ బ్యాంకు ప్రతినిధులకు సమాచారం ఇచ్చి తల్లిదండ్రుల కుటుంబ సభ్యుల సమక్షంలో నేత్రదానం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మృతురాలి తల్లిదండ్రుని అన్నం శ్రీనివాసరావు , సిపిఐ జిల్లా సెక్రెటరీ శ్రీ దండి సురేష్ మృతురాలికి నివాళులు అర్పించి, కళ్ళదానం చేయించిన తల్లిదండ్రులను అభినందించారు .చనిపోయి ఇంకొకరికి చూపునివ్వడం గొప్ప మానవత్వం అని అభినందించడం జరిగినది కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు సిపిఐ జిల్లా సెక్రెటరీ దండి సురేష్ ఐ బ్యాంకు సిబ్బందిపగడాల నాగేశ్వరరావు, మందా నాగేశ్వరరావు పాల్గొన్నారు




# ఘనంగా హాస్టల్ డే వేడుకలు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్);**

ఖమ్మం నగరం లోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహం (ఎ) నందు మంగళవారం హాస్టల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వసతి గృహ సంక్షేమ అధికారిని నెల్లూరి విజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టి.జీ. ఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...... ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, తెలిపారు. టిఎన్జిఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్టల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాలలో మంచి పేరు తెచ్చుకోవాలని, హాస్టల్ డే కార్యక్రమాలు పిల్లల్లో ఉత్తేజాన్ని నింపుతాయని అన్నారు. టిఎన్జిఓస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి పరీక్షలు లో మంచి ఫలితాలు సాధించాలన్నారు.హాస్టల్ డే వేడుకను ఘనంగా నిర్వహించిన హాస్టల్ సిబ్బందిని అతిథులు అభినందించారు. ఈ



కార్యక్రమంలో , టిఎన్జిఓస్ ప్రచార కార్యదర్శి యారామల్ల శ్రీనివాస్, ఏ ఎస్ డబ్ల్యూ ఓ అబ్దుల్ రావుఫ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు,టిఎన్జిఓ నాయకులు సువర్ణన్ ఫాల్, వసతి గృహ సంక్షేమ అధికారిణి జి.వరలక్ష్మి , టీ.స్టాలిన్, వసతి గృహ సిబ్బంది, తల్లి దండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## సీనియర్ జర్నలిస్ట్ జాబిశెట్టి కుటుంబ రావుని పరామర్శించిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ జాబిశెట్టి కుటుంబ రావు ని యూనియన్ ప్రతినిధులు మంగళ వారం పరామర్శించారు. ఇటీవల ఆయన కంటి ఆపరేషన్ చేయించుకొని ప్రస్తుతం స్థానిక ముస్తఫానగర్ లోని తన ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు, ఖమ్మంలోని కుటుంబ రావు ఇంటికి వెళ్ళి పలకరించారు. బాగోగులు తెలుసుకొని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూజేఐ) రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో-కన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, అమరనేని రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టెకోల చిన నరసయ్య, బొడ్డుపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లి గోపయ్య అనారోగ్యంతో మృతి (97)

**కల్లూరు సూర్య న్యూస్**

**మార్చి 3 :**



మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి గోపయ్య (97)సోమవారం రాత్రి ఏడు గంటలకు అనారోగ్యంతో మృతి చెందారు ఇతను రైతు కుటుంబంలో జన్మించిన గోపయ్య కాంగ్రెస్ పార్టీ వాదిగానే తన ప్రస్థానం కొనసాగించారు కుమారులు అయినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరపల్లి పరమేశ్వరావు మంగపతి విషయాన్ని సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లకు తెలుపగా ఎమ్మెల్యే లింగాల గ్రామానికి చేరుకొని గోపయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు సంతాపం తెలిపిన వారిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ భాగం ప్రభాకర్ చౌదరి లింగాల గ్రామ సర్పంచ్ వేము కృష్ణ యర్రబోయినపల్లి గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు లింగాల మాజీ గ్రామ మహిళా సర్పంచ్ దేవరపల్లి అరుణ యర్రబోయినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్రు అర్జున్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉబ్బన ప్రభాకర్ రావు బీరవల్లి దిద్యాలు మద్దినేని లోకేష్ తక్కెళ్ళపాటి ప్రసాదు ఇబ్రహీం మద్దినేని శ్రీనివాసరావు మద్దినేని గోపాలరావు సాంబశివరావు దేవరపల్లి భాస్కరరావు మట్టూరి వెంకట్రావు మునిగంటి బాబు తాళ్లూరి రామారావు సామినేని వెంకటేశ్వరరావు మేకల సురేష్ మునిగంటి నరసింహారావు దేవరపల్లి శ్రీనివాసరావు మట్టూరి రామారావు వార్డు మహిళా సభ్యురాలు మానుకొండ పద్మ కరుణాకర్ బానిస సోమయ్య సురేష్ లింగాల కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వెలుగుమట్ల బుదాన్ బాధితులకు అండగా పువ్వాడ పౌండేషన్..



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

వెలుగుమట్ల బుదాన్ భూముల్లో నివాసం కోల్పోయిన వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని కేటీఆర్ గారు ఇచ్చిన హామీ మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి ఆదేశాలతో పువ్వాడ పౌండేషన్ మరియు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భోజనం మరియు మంచినీళ్లు ఏర్పాటు చేస్తున్నారు.ఈరోజు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ గారు బాధితులకు స్వయంగా భోజనం వడ్డించారు.వారు మాట్లాడుతూ పేదల ఇళ్ళు కూల్చివేసి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా రోడ్డున పడేసి తిరిగి మంత్రులు వారిని అపహాస్యం చేస్తున్నారని అన్నారు. బాధితులకు గూడు దొరికే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారికి న్యాయం జరిగే వరకు పోరాడతామని అన్నారు.కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మహిళా నాయకురాలు కొల్లు పద్మ,ప్రచార కార్యదర్శి షకీనా,మాధవి నాయకులు బోజెండ్ల రామ్మోహన్,ఆరెంపుల వీరభద్రం,ఎర్రా అప్పారావు, వీరేందర్ గౌడ్,వెంకట్,ఉస్మాన్,నారుమల్ల వెంకన్న,తిరుమల్ ,సతీష్,ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌస్ మృతి పట్ల చరవాణి ద్వారా ఎమ్మెల్యే దంపతులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం

**-ఉపవాస దీక్షా పరుడు మసీదులో గుండె పోటుతో మృతి**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 3 :**

పట్టణంలోని మెయిన్ సెంటర్లో గల మసీదులో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నమాజ్ ముగించుకొని విశ్రాంతి కోసం నిద్రపోతుండగా ఉపవాస దీక్షలో ఉన్న సయ్యద్ గౌస్ ఒక్కసారిగా (52) గుండె పోటుతో మృతి చెందారు సయ్యద్ గౌస్ రంజాన్ ఉపవాసాలు ప్రారంభం నుంచి ఉపవాస దీక్ష చేస్తున్నారు కల్లూరు లోని మున్సిపాలిటీ కార్యాలయం మార్గంలో కూరగాయలు వ్యాపారం చేస్తుంటారు నమాజు అనంతరంమసీదులో కొద్దిసేపు (విశ్రాంతి) కోసం సయ్యద్ గౌస్ నిద్రపోతుంటారు అయితే నిద్రలోనే తీవ్రస్థాయిలో గుండెపోటు రావడంతో క్షణాల వ్యవధిలోనే సయ్యద్ గౌస్ మృతి చెందారు విషయం తెలుసుకున్న సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులు చరవాణి ద్వారా ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు సయ్యద్ గౌస్ మృతి పట్ల కల్లూరు ముస్లిం సోదరులు తీవ్ర సంతాపం తెలిపారు సంతాపం తెలిపిన వారిలో ప్రముఖులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉబ్బన ప్రభాకర్ రావు ఇబ్రహీం మున్సిపల్ కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు యాసా నాగమణి శ్రీకాంత్ గుల్ల పుల్లారావు తదితర కౌన్సిలర్లు నివాళులు అర్పించారు.

# ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేయాలి

**-ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి,-సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి అని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ డిమాండ్ చేశారు.నేలకొండపల్లి మండలం లోని భైరవునిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశం ను మంగళవారం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయిన మాట్లాడుతూ...ఉదయం, సాయంత్రం ఫోటో విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని చేసే కూలీలకు హాజరు ఉండాలి కానీ ఫోటోలు తీసివేయాలని ఎన్.ఎం.ఎం.ఎస్ వ్యవస్థను రద్దు చేసి పనికి తగ్గ వేతనం అందించాలని అన్నారు.2006 లో కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడితో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి కొత్తగా విబిజీ రాంజీ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు.ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లుగా 125 రోజుల పని రోజులు కల్పించాలంటే సంవత్సరానికి 3 లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని ఆయన అన్నారు.కానీ కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా 95 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని 125 రోజుల పని దినాలకు ఆ బడ్జెట్ సరిపోదన్నారు. సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని రోజుకు కూలి 500 ఇవ్వాలన్నారు.కూలీలకు ప్రతి సంవత్సరం పార గడ్డపార తట్టలు టెంట్లు ఇవ్వాలని చట్టంలో ఉన్న ఇవి ఎక్కడ అమలు కావడం లేదని తెలిపారు. జిల్లాలో సుదీర్ఘకాలం ఒకే మండలంలో ఏపీవోలు



పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్ట సుఖాలను వారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని అధికారులు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు.ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్, సహాయ కార్యదర్శి లు భద్రాద్రి వెంకటేశ్వరరావు, బాలేబోయిన వెంకన్న, గ్రామ కార్యవర్గ సభ్యులు కనకబండి రామయ్య, కుంచం బిక్షం,చిలువేరు రేణుబాబు,ముత్యాల వెంకటేశ్వరరావు,నూక వేంకటేశ్వరరావు,మరికంటి రాములు,పెద్దపాక వెంకటి పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సమయమును పోనీయక సద్వినియోగం చేసుకోవాలి

**-యేసుక్రీస్తుకి ప్రతి ఒక్కరూ సాక్షిగా లోకంలో సాగాలి**

**-దైవ సేవకులు.పాస్టర్. డేవిడ్ రాజ్.వడ్లమూడి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరూ క్రీస్తుకి సాక్షులుగా నిలవాలి దైవ సేవకులు.పాస్టర్.డేవిడ్ రాజు.వడ్లమూడి.ప్రతి నెల మండలం లోని దేవుని పరిచర్య చేస్తున్న సేవకుల్లో నీ ఒక సేవకుని గ్రామంలో ప్రార్థన కూడిక నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా నేలకొండపల్లి మండల కేంద్రంలోని స్థానిక సంఘ కాపరి పాస్టర్ కస్తాల జాన్ మందిరంలో ప్రార్థన కూడిక నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వాక్యం సందేశాన్ని అందిస్తున్న పాస్టర్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ... దినములు చెడ్డవి గనుక సమయమును పోనియక ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంఘాల్లోని ప్రతి పాదిరి సంఘమునకు మాదిరిగా ఉండాలని సూచించారు. యెహోవా నా కాపరి నాకు లేమి కలుగుదని దావీదు వలె మన జీవిత ప్రయాణాన్ని కొనసాగించాలని తెలియజేశారు. కూర్చుండుట లేచుట చూసే దేవుని దగ్గర ఏది దాగదని అన్నారు.క్రీస్తు రాకడలో ఎత్తబడే సంఘముగా సంఘాలను ప్రతి సేవకుడు నడిపించాలని



కోరారు. యెహోవా నా కాపరి నాకు లేమి కలుగుదని సంఘానికి తెలుపుతూ నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు కొమ్ము ప్రసంగి, మండల కమిటీ సభ్యులు, గ్రామాల్లో దేవుని పరిచర్య చేస్తున్న సేవకులు నాయకులు పాల్గొన్నారు.

# రెండు గంజాయి కేసుల్లో నిందితుడికి జైలు శిక్ష

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రెండు వేర్వేరు గంజాయి కేసుల్లో నిందితుడికి ఒక్కొక్క కేసులో ఏడాది జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె.ఉమాదేవి తీర్పు చెప్పారు. కొత్త లంకపల్లి గ్రామం పెనుబల్లి (వీ) ఖమ్మం జిల్లాకు చెందిన ఫ్యాన్సీ మెటీరియల్ వ్యాపారి బోయిన వెంకటరమణ (62 సం,,) పై 2024, 2025 లో వియం.బంజారా పోలీస్ తనిఖీలలో గంజాయితో పట్టుబడిన బోయిన వెంకటరమణ ను విచారించగా గంజాయి తాగే అలవాటు ఉన్న నిందితుడు తన గ్రామం లంకపల్లి నుండి భద్రాచలం వెళ్ళి అక్కడ కొన్ని రోజులు ఉండి అక్కడ నుండి కురమనూరు గ్రామం, కలిమేరు మండలం, మల్కనగిరి జిల్లా, ఒరిస్సా రాష్ట్రం వెళ్లి గంజాయి కొనుగోలు చేసి వియం. బంజారా పరిసర ప్రాంతాలలో చిన్న చిన్న పొట్లాలుగా చేసి విక్రయించేవాడని గుర్తించి పోలీస్ స్టేషన్ లో చీటీనూ, 1985 చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు.

నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన విచారణ అధికారులు ఇన్స్పెక్టర్ ముత్తులింగం , ఎస్సై వెంకటేష్ , అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జె. శరత్ కుమార్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ సైదులు, రామారావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (రా×)) హోంగార్డ్ ఆఫీసర్ ఎండీ.ఆయూబ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# యువత క్రీడాకారులుగా ఎదగాలి చెరువుమాధారం

**-మత్స్య సోసైటీ ఉపాధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

యువత క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి పేరు తీసుకరావాలని చెరువుమాధారం మృత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి సూచించారు.నామవరం లో జరిగిన క్రికెట్ పోటీలో ప్రథమ స్థానం సాధించిన మంగాపురంతండా జట్టు ను మంగళవారం అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతా తండాకు చెందిన గిరిజనులు చదువులు, ఉద్యోగాలతో పాటు క్రీడలలో సత్తా చాటుతున్నారని. పేర్కొన్నారు. మంగాపురంతండా ను జిల్లాలోనే ఆదర్శంగా నిలిపేందుకు యువత ఏకతాటి పై ముందుకు సాగాలని సూచించారు. అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు .గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు.క్రీడల లోనే కాకుండా సామాజిక సేవలు గ్రామ అభివృద్ధిలో కీలకంగా పనిచేయాలని సూచించారు. యువత మొత్తంకు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ జట్టుకు సహకరించిన రాధాకృష్ణమూర్తిని క్రీడాకారులు ఘనంగా సన్మానించారు.

# పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ కు శుభాకాంక్షలు

**తెలిపిన పుర కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, యాసా నాగమణి శ్రీకాంత్**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 3 :**

పవిత్ర హోలీ పర్వదినం సందర్భంగా కల్లూరు పురపాలక చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ కు పుర కౌన్సిలర్లు ఉప్పన రాంబాబు యాసా నాగమణి శ్రీకాంత్ మిత్ర బృందం పుర పరిధిలో గల హనుమా తండాలో చైర్మన్ మోహన్ నాయక్ నివాస గృహంలో మంగళవారం ఆయనను కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు ముందుగా చైర్మన్ కు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు అనంతరం చైర్మన్ కు వారి వారి వార్డులలో ప్రతి సమస్యను కౌన్సిలర్లు చైర్మన్ కు విన్నవించారు అట్టి విషయంపై చైర్మన్ సానుకూలంగా స్పందించారు అనంతరం ఆయన తప్పకుండా మీరు నా దృష్టికి తీసుకువచ్చిన మీ వార్డులలో ప్రతి సమస్యపై సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి తుమ్మల సహాయ సహకారంతో అట్టి సమస్యల పై నా వంతుగా ప్రత్యేక దృష్టి సారించి తప్పకుండా న్యాయం చేస్తానని చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ తన ఆనందం వ్యక్తం చేశారు అనంతరం చైర్మన్ ఇచ్చిన విందును ఆరగించారు అందులో భాగంగా చైర్మన్ కు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పుర కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు యాసా నాగమణి శ్రీకాంత్ ప్రసాద్ లక్ష్మణ్ మిత్ర బృందం పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను పౌర సమాజం వ్యతిరేకించాలి

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అర్జున్**



దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)- అమెరికా ప్రపంచంలోని సహజ వనరులు, ముడిచమురు నిల్వలుఎక్కడ వున్నా వాటిపై పెత్తనం కోసమే బరితెగించి సైనిక చర్యలు కు ఆదేశాలపై దిగతోందని దానిలో బాగమే ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దాడికి పూనుకున్నదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. మంగళవారం రామకృష్ణ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ అనేక యుద్దాలను నివారించే తనకు శాంతి బహుమతి ఇవ్వలేదని అలిగిన ట్రంప్ నిజస్వరూపం ఇరాన్ అధినేత ఖమేని నీ అత్యంత కుట్రపూరితంగా హత్య చేయటంలోనూ వెనుజులా దేశ అధ్యక్షుడు మధురోను ఆయన భార్యను అమెరికాలో నిర్బంధించటం లో బహిర్గతం అయిందన్నారు. అమెరికా ప్రపంచ దేశాలపై బందిపోటు దొంగల్లాగా ఆయా దేశాల నాయకత్వాన్ని ప్రజలను చంపి ఆర్థిక వ్యవస్థలను ధ్వంసం చేస్తూ దేశాల లొంగదీసుకుంటుందన్నారు. ఇందులో భాగమే ఇరాన్ పై దాడికి తెగబడిందని అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను పౌర సమాజం వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి, రఘు, విజయలక్ష్మి, సత్యవతి, యశోద, సత్యవేణి, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడిగా బానోతు రామ్ సింగ్



ఇల్లందుఆర్సి, సూర్య (మేజర్న్యూస్)-భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ 2026 మార్చి1న కేసముద్రంలో జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్లో భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు)తెలంగాణ రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిది. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా బానోత్ రాంసింగ్, ఉపాధ్యక్షులుగా కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి షేక్ మదార్, సహాయ కార్యదర్శి గడ్డం నరసింహ, శాధికారి నక్క సురేష్, కార్యవర్గ సభ్యులుగా, సావడి దుర్గాప్రసాద్, మూతి రాంబాబు, భూక్యా లింగ్యా, సనప రాంబాబు, నెల్లూరి నాగేశ్వరావు, కందుల కృష్ణ, బియ్యని కాంతారావులను జనరల్ కౌన్సిల్ లో ఎన్నుకోవడం జరిగిందని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు మూతి రాంబాబు తెలిపారు.

## హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కూరపాటి



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)- హోలీ పండుగ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఆళ్లపల్లి 108 సేవలు అమోఘం

## -జిల్లా సమన్వయకర్త సతీష్ ఆధ్వర్యంలో 108 సేవలు ముమ్మరం

ఆళ్లపల్లి సూర్య (మేజర్న్యూస్)-బోడు కొత్తగూడెం గ్రామానికి చెందిన పూనెం రామయ్య నరసమ్మ గుండాల మండలం కొడవటంచ గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా జగ్గు తండా గ్రామంలో బైక్ స్కిడ్ అయ్యి కింద పడడంతో రామయ్య కి ఎడమకాలు విరగడంతో అది గమనించిన స్థానికులు 108కి ఫోన్ చేయడంతో ఆళ్లపల్లి 108 సిబ్బంది వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకొని రామయ్యను 108లో ఎక్కించుకొని ప్రథమ చికిత్స అందిస్తూ మెరుగైన వైద్యం కోసం ఇల్లందు ఆసుపత్రికి తరలించడం జరిగింది 108 కి ఫోన్ చేయగానే వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వ్యక్తులను ఆసుపత్రులకు తరలించడంలో 108 సేవలు చాలా అమోఘంగా పనిచేస్తున్నాయని గ్రామస్తులు ఆళ్లపల్లి 108 సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## శంకరయ్య దశదినకర్మలకు రూ.25,500 ఆర్థిక సాయం అందజేసిన టీఆర్ఎస్ నాయకులు



అశ్వాపురం,సూర్య (మేజర్న్యూస్)- మండలపరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సమకూరి శంకరయ్య దశదినకర్మల నిమిత్తం టీఆర్ఎస్ పార్టీ నాయకులు రూ. 25,500 ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకరయ్య గ్రామపంచాయతీ పరిధిలో రైతులు, వ్యాపారస్తులకు నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందించేవారని తెలిపారు. ఆయన మరణం గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చలమల్ల శివారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, కసరబాద్ శ్రీనివాస్, యంగలి బిక్షం రెడ్డి,పగడాల వెంకటరెడ్డి, మిట్ట కంటి వెంకటరెడ్డి,పాటి మన్మథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న తాటి

దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)- మండలపరిధిలోని తాటిసుబ్బన్నగూడెం గ్రామంలో తాటి శ్రీకాంత్,దుర్గాదేవి దంపతుల కుమార్తెలు యోగమృత, సాయి దేవన్సీ పుష్పాలంకరణ వేడుకలో బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో సోయం వీరభద్రం, మాజీ సర్పంచ్ చేపా రాఘవయ్య,ఊకె బుల్లిబాబు,పాయం సూర్యం,మాడి ముత్యాలరావు ,ప్రభాకర్ ,కీసరి మల్లికార్జునరావు,సోయం సత్యనారాయణ,సున్నం శ్రీను , తదితరులు పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన హోలీ సంబరాలు

కొత్తగూడెం సూర్య,(మేజర్న్యూస్)-జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని స్థానిక కొత్తగూడెం క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు సతీమణి రాజ్యలక్ష్మి, క్లబ్ సెక్రటరీ కోనేరు పూర్ణచందర్రావు సతీమణి పద్మావతిల ఆధ్వర్యంలో మంగళవారం హోళి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కామదహనం, కోలాట నృత్యలు నిర్వహించారు. మహిళలు కోలాటాలు వేసి నృత్యాలు చేసి తమ అందాన్ని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజసిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు జరుపుకోవాలని, హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని కోరారు. హోలీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మేకా రత్నకుమారి, కృష్ణకుమారి, పలివెల గాయత్రి, గుమ్మడి సుజన, డాక్టర్ సుగుణ, డాక్టర్ శిరీష, తాటిపల్లి రాజేశ్వరి, అయిత విజయలక్ష్మి, పల్లపోతు కవితలక్ష్మి, పబ్బతి రాణి, పబ్బతి రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

